క్లుప్తంగా

బీఆర్ఎస్ కార్యకర్తలకు పరామర్శ

ఖమ్మంమయూరిసెంటర్: ఎన్నికల సమయాన జిల్లాలోని తిరుమలాయపాలెం మండలం మెడిదపల్లి గ్రామంలో సోమవారం జరిగిన ఘర్షణలో గాయపడి ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలను ఆ పార్టీ నేతలు పరామర్శించారు. మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ నామా నాగేశ్వరరావు ఆస్పత్రికి వెళ్లి కార్యకర్తలను పరామర్శించారు. ఈమేరకు వారికి అందుతున్న వైద్య చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ శ్రేణులు చేసిన దాడిలో తమ కార్యకర్తలు గాయపడినట్లు తాతా పేర్కొనగా.. జిల్లాల ఇలాంటి దాడులను ప్రోత్సహించడం సరికాదని, ఈ దాడిని ఖండిస్తున్నామన్నారు.

టీఎస్ ఆర్జేసీ ఫలితాల్లో 'త్రివేణి' ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

ఖమ్మం సహకారనగర్: ఇటీవల విడుదలైన టీఎస్ ఆర్జేసీ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారని త్రివేణి డైరెక్టర్ గొల్లపుడి వీరేంద్రచౌదరి తెలిపారు. మంగళవారం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. మొత్తం 150 మార్కులకు గాను మోక్షితాసాయి 126 మార్కులు, వీఎస్ఎస్ లక్ష్మి 124, ఎం.వెంకటేశ్వర్లు 114, శ్రీహిత 113, సాయి సాత్విక109, నేహా శ్రీ 109, అభిరాం 106, చిన్మయి 105 మార్కులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి- త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల ఇన్చార్జ్‌లు కాట్రగడ్డ మురళీకృష్ణ, స్వప్న, ముస్తఫా, అశోక్, చార్లెస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బలరాంనాయక్ ఘన విజయం ఖాయం



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహారెడ్డి

కామేపల్లి: మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ ఘన విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం కొత్తలింగాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అభ్యర్థి గెలుపునకు అహర్నిశలు కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కార్యకర్త కష్టంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతో పాటు అత్యధిక మెజార్టీ కైవసం చేసుకోబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు రెడబోతు గోపీరెడ్డి, సొసైటీ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్ల మోతు లక్ష్మయ్య, దేవండ్ల రామకృష్ణ, వరికొల్లు సైదులు, ఇమ్మడి రామనాథం, నల్లమోతు వెంకటనర్సయ్య, మాలోత్ బాషింగ్ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	క్రిష్ణమ్మ
వినోద	బాక్, టిల్లు2
సాయిరాం	కింగ్ డమ్ ప్లానెట్
	ఆఫ్‌ద యాప్
ఆదిత్య	ప్రతినిధి 2
శ్రీనివాస	ఆ.. ఒక్కటీ అడక్కు

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	30	బచ్చలికూర	5
వంకాయ	20		20
బెండకాయ	26	పాలకూర	2
పచ్చిమిర్చి	110		10
కాకర	54	చుక్కకూర	2
బీర	70		10
దొండ	30	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	90	గోంగూర	2
గోరుచిక్కుడు	40		10
క్యాబేజీ	26	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	16		20
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1
చామగడ్డ	48		30
క్యారెట్	66	పుదీన	1
క్యాప్సికం	60		20

-ఖమ్మం వ్యవసాయం

తగ్గిన ఖమ్మం..! పెరిగిన పాలేరు



ఖమ్మం అసెంబ్లీ పరిధిలో 62.97 శాతం నమోదు

- పాలేరులో 83.77 శాతం పోలింగ్
- ఫలించని ఓటరు చైతన్య కార్యక్రమాలు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల సంఘం సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించడంతో ఓటర్లు తమ సమయానుకూలంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేశారు. కాగా, ఈ ఎన్నికల్లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ శాతం తగ్గింది. పాలేరు అసెంబ్లీ నియోకవర్గంలోనే అత్యధికంగా 83.77 శాతం పోలింగ్ నమోదవ్వగా.. అత్యల్పంగా ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో 62.97 శాతం పోలింగ్ నమోదైంది. ఐదు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 8.46 శాతానికి తగ్గింది.

మోహం చాటేసిన ఓటర్లు..

పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు అధికారులు ముందు నుంచే ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. అయితే ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ శాతం పెంచేందుకు అధికారులు కసరత్తు చేసినప్పటికీ ఫలితం రాలేదు. నగర ఓటర్లు మోహం చాటేయడంతో ఖమ్మం నగరంలోని పోలింగ్ బూత్‌లు ఉదయం నుంచి వెలవెలబోయాయి. కొన్ని బూత్‌ల్లో ఓటర్లు లేక ఉదయం 10 గంటల నుండే సిబ్బంది ఖాళీగా కూర్చున్నారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రఘునాథపాలెం మండలంలో మొత్తం 3,24,073 మంది ఓటర్లు ఉండగా.. వీరిలో పురుషులు 1,55,284 మంది, మహిళలు 1,68,740 మంది, ఇతరులు 49 మంది ఉన్నారు. వీరిలో 2,04,078 మంది ఓట్లు వేయగా 62.97 శాతం ఓటింగ్ నమోదు అయింది. ఇందులో ఖమ్మం నగరంలో 2,83,898 మంది ఓటర్లకు గాను, 1,69,518 మంది మాత్రమే ఓటు వేయడంతో నగర ఓటింగ్ శాతం 59.71గా నమోదైంది. ఇక రఘునాథపాలెం మండలంలో 40,175 మంది ఓటర్లు ఉండగా.. 34,560 మంది ఓటు వేయగా 86.02 శాతం ఓటింగ్ నమోదైంది.

పాలేరులో అత్యధికం..

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోనే అత్యధిక పోలింగ్ శాతం నమోదైంది. పాలేరు నియోజకవర్గంలో ఉన్న ఖమ్మంరూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో మొత్తం 2,40,806 మంది ఓటర్లు ఉండగా.. 2,01,721 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 83.77 శాతం ఓటింగ్ నమోదైంది. నగరంతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ పెరగడంతో.. గ్రామీణవాసులకు ఉన్న చైతన్యం నగర వాసులకు లేదనే చర్చ జరుగుతుంది.

ఖమ్మం అసెంబ్లీ నియోజవర్గంలో మొత్తం ఓటర్లు, పోలైన ఓట్ల సంఖ్య ఇలా..

ఖమ్మం నగరంలో...

మొత్తం ఓటర్లు	2,83,898
పురుషులు	1,36,153
మహిళలు	1,47,701
ఇతరులు	44
పోలైన ఓట్లు	1,69,518
పురుషులు	82,292
మహిళలు	87,201
ఇతరులు	25

పాలేరు నియోజవర్గంలో మొత్తం ఓటర్లు, పోలైన ఓట్ల సంఖ్య ఇలా..

మొత్తం ఓటర్లు	2,40,806
పురుషులు	1,15,717
మహిళలు	1,25,081
ఇతరులు	08
పోలైన ఓట్లు	2,04,078
పురుషులు	97,917
మహిళలు	1,03,800
ఇతరులు	04

రఘునాథపాలెంలో..

మొత్తం ఓటర్లు	40,175
పురుషులు	19,131
మహిళలు	21,039
ఇతరులు	05
పోలైన ఓట్లు	34,560
పురుషులు	16,701
మహిళలు	17,856
ఇతరులు	03

'ఆర్ఆర్ఆర్'కు భారీ మెజార్టీ వస్తుంది

ఖమ్మంవన్‌టౌన్: భారతదేశ దశదిశను మార్చేందుకు ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకున్న ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని జిల్లా కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కష్టపడిన ప్రజానీకానికి తాము రుణపడి ఉంటామన్నారు. ఖమ్మం జిల్లా చరిత్రలోనే ఎవరూ ఊహించనంత మెజారిటీతో రఘురాంరెడ్డి గెలవబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందన్నారు.

కష్టపడిన ప్రతీ కార్యకర్తకు కృతజ్ఞతలు..

నేలకొండపల్లి: ఖమ్మం పార్లమెంట్ ఎంపీగా రామసహాయం రఘురాంరెడ్డి (ఆర్.ఆర్.ఆర్) భారీ మెజార్టీతో గెలవనున్నట్లు కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు అన్నారు. నేలకొండపల్లిలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం రేయింబవళ్లు కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఎన్నికలలో పరాభవం తప్పదని అన్నారు. పార్టీ సభలు, రోడ్ షోలు, సమావేశాలకు హాజరై ఎన్నికల అయ్యేంత వరకు నిరంతరం పని చేసిన గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని అన్నారు. జూన్ 4 వ తేదీన విజయోత్సవాలను కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ విలేకర్ల సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, యడవల్లి నాగరాజు, కడియాల నరేష్, పగిడికత్తుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగరాజు

అమ్మ ట్రస్టు వితరణతో ప్రతిభ

నేలకొండపల్లి: మండలంలోని నాచేపల్లి గ్రామంలో బి.లక్ష్మి గాయత్రి అనే విద్యార్థిని పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. దీంతో పాలిటెక్నిక్ డిప్లొమాలో చేసేందుకు అవసరమైన ల్యాప్‌టాప్ కోసం అమ్మ ట్రస్టును ఆశ్రయించగా.. స్పందించిన ట్రస్టు సభ్యులు ల్యాప్‌టాప్‌ను మంగళవారం అందించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో మొదటి సెమిస్టర్‌లో 9.2, రెండో సెమిస్టర్‌లో 9.3 శాతంతో ఉత్తీర్ణత సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థిని అభినందించారు. నాచేపల్లి అమ్మ ట్రస్టు చైర్మన్ కాకామాను వాసు మాట్లాడుతూ.. ఉన్నత చదువుల చదివే విద్యార్థులు ప్రతిభ చూపే వారికి ట్రస్టు అండగా ఉంటుందని అన్నారు. విద్యను బలోపేతం చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు



రుషితను సన్మానిస్తున్న ఫొటోగ్రాఫర్లు, యూనియన్ నాయకులు

కామేపల్లి: చదువుకు పేదరికం అడ్డుకాదని, చిన్నప్పటి నుంచి ఇష్టపడి చదువుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించుకునేందుకు కృషి చేస్తే గమ్యాన్ని చేరుకోవచ్చని ఫొటోగ్రాఫర్ల జిల్లా అధ్యక్షుడు దేవర నాగరాజు అన్నారు. పండితాపురం గ్రామానికి చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ రాయల రాఘవయ్య కుమార్తె రుషిత ఇటీవల ఎంబీబీఎస్ పూర్తి చేసి డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా ఫొటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యాన రుషితను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద కుటుంబమైనప్పటికీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటునే తన లక్ష్యానికి చేరుకోవడం అభినందనీయమన్నారు. తాను చదివి తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తెచ్చిందన్నారు. విద్యార్థులు రుషితను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు గురుమూర్తి, బండి వెంకట్, లక్ష్మీనారయణ, సంతోష్, జహీర్, వెంకట్, కోటేశ్వరరావు, సాయికుమార్, నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో మహాగణపతి హోమం

నగరంలోని శ్రీశాస్తా దేవస్థానం 38వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మహాగణపతి హోమాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5.30 గంటలకు మేలుకొలుపుతో పాటు జలద్రోణి, పుణ్యాహవాచనం, ఉషఃపూజ, ధ్వజపూజ, ఆరాట్టు, ధ్వజారోహణం, కలశాభిషేకం, మధ్యాహ్న పూజాకార్యక్రమాలు చేపట్టారు.

– ఖమ్మంగాంధీచౌక్



జలద్రోహి పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

పాలేరులో మహిళలే ఆధిక్యం..

ఖమ్మంరూరల్: లోక్‌సభ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో పురుషుల ఓటర్ల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండి ఓటింగ్ కూడా ఎక్కువగానే వేశారు. ఖమ్మంరూరల్ మండలంలో మొత్తం 91, 875 ఓటర్లుండగా.. 43, 985 పురుషులు, 47,884 మహిళా ఓటర్లున్నారు. అందులో 36, 207 పురుషులు ఉండగా.. 38,744 మంది మహిళా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదే విధంగా ఇతరులు 6 గురు ఉండగా, ముగ్గురు ఓటు వేశారు. మొత్తంగా 74, 914మంది పురుషులు, మహిళలు ఓటు వేయగా 81.58శాతం నమోదైంది.

తిరుమలాయపాలెం మండలంలో...

తిరుమలాయపాలెం మండలంలో మొత్తం 50,058 మంది ఓటర్లుండగా.. 24,192 పురుషులు, 25,866 మహిళా ఓటర్లు ఉన్నారు. వీరిలో 20,612 పురుషులు, 21,456 మహిళా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు, మహిళలు కలిపి 42,068 మంది ఓటు వేయగా 84.04శాతం ఓటింగ్ నమోదైంది.

కూసుమంచి మండలంలో..

కూసుమంచి మండలంలో మొత్తం 49,644 ఓటర్లుండగా.. అందులో పురుషులు 24,005, మహిళలు 25,635 ఓటర్లున్నారు. వీరిలో 20,748 మంది పురుషులు, 21,835 మంది మహిళా ఓటర్లు ఓటు వేశారు. ఇతరులు ఒకరు ఉండగా.. ఓటు వినియోగించుకున్నారు. మొత్తం 42,584 మంది ఓటు వేయగా.. 85.78శాతం ఓటింగ్ నమోదైంది.

నేలకొండపల్లి మండలంలో..

నేలకొండపల్లి మండలంలో మొత్తం 40,229 మంది పురుషులు, మహిళా ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 23,535 మంది, మహిళలు 25,693 ఉండగా.. 20,748 మంది పురుషులు, 21,834 మంది మహిళా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా, మొత్తం 42,584 ఓట్లు నమోదవ్వడంతో 85.78 శాతం ఓటింగ్ నమోదైంది.

నియోజకవర్గం వ్యాప్తంగా..

మొత్తం ఓట్లు: 2,40,806.
పురుషులు: 1,15,717.
మహిళలు: 1,25,081.

ఓటు హక్కు వినియోగించుకున్న వారు..

పురుషులు: 97,913
మహిళలు: 1,03,796
ఇతరులు: 08
ఓటువేసిన వారు: 04
మొత్తం ఓటు వేసిన వారు: 2,01, 713
ఓటింగ్ శాతం: 83.77

ప్రజలకు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు

ఖమ్మంవన్‌టౌన్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలుపుతూ మంగళవారం లేఖ విడుదల చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి సోనియమ్మ, రాహుల్ గాంధీ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంపై విశ్వాసంతో తెలంగాణ ప్రగతి కోసం మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం వ్యక్తం చేసిన ప్రజానీకం, రైతాంగానికి ధన్యవాదాలు తెలుపుతూ కృతజ్ఞత లేఖ రాశారు. కాగా, ఐదు నెలల కాలంలో ఆరు గ్యారంటీ పథకాలు అమలవుతున్న తీరు, ప్రజా సంక్షేమ పాలన, ప్రజాపాలనతో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై ఎంతో విశ్వాసంతో మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తాను గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు వాటి ఫలితాల గూర్చి ప్రజలు చెబుతుంటే పదవులు శాశ్వతం కాదు, చేసిన పనులే చరిత్రలో నిలుస్తాయనీ రుజువైందన్నారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మార్చే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడం, ఈ వానాకాలం సీజన్‌లోనే గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు తరలించే లింక్ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయడం, యావత్ తెలంగాణకే ఉమ్మడి ఖమ్మం జిల్లాను పామాయిల్ హబ్‌గా మార్చడం పామాయిల్ సాగుతో రైతును రాజుగా మార్చేలా కాంగ్రెస్ పాలన చర్యల చేపడుతుందన్నారు. రైతులకు మేలు చేసేందుకు బుగ్గపాడు ఫుడ్‌పార్క్ పూర్తి చేసి ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం.

పామాయిల్ ఫ్యాక్టరీలకు ఏర్పాట్లు..

జాతీయ రహదారులతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను ప్రగతి బాటలో సాగుతుంది. అమరావతి టూ జగదల్‌పూర్, సూర్యాపేట టూ రాజమండ్రి కోదాడ టూ కురవి కొత్తగూడెం టూ హైదరాబాద్ వయా ఇల్లెందు జాతీయ రహదారులు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుదిక్కులా జాతీయ రహదారుల ఏర్పాటుతో ప్రజానీకం ప్రగతి పథంలో విశ్వాసంతో ఉన్నారు. గోదావరి జలగండం లేకుండా గతంలో నిర్మాణం చేసిన కరకట్ట భద్రాద్రికి శ్రీరామ రక్షగా నిలిస్తే రేవంత్‌రెడ్డి సర్కార్ కరకట్ట విస్తరణ పనులకు నిధులు మంజూరు చేయగా.. ఈ వానాకాలం నాటికి కరకట్ట విస్తరణ పనులు పూర్తి చేయనున్నారు. ఖమ్మం నగరానికి మున్నేరు వరద గండం లేకుండా రేవంత్‌రెడ్డి సర్కార్ రక్షణ గోడలు నిర్మాణ పనులు త్వరితగతిన సాగుతున్నాయి. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్‌గా ప్రచారంల తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు గతంలో నేను చేపట్టిన అభివృద్ధి పనులు పట్ల ప్రజలు చిరునవ్వుతో కృతజ్ఞతలు ఎంతో సంతృప్తి ఇచ్చింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణలోనే అభివృద్ధిలో తనదైన ముద్ర వేసేలా కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో పార్లమెంట్ ఎన్నికల్లో అండగా నిలిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ అంటూ మంత్రి తుమ్మల లేఖలో పేర్కొన్నారు.


ఆంజనేయస్వామి విగ్రహ వార్షికోత్సవం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 10వ డివిజన్ చైతన్యనగర్ బైపాస్ రోడ్డు పక్కన ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకుడు రమణ ఆధ్వర్యాన కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు దంపతులు, భక్తుల ఆధ్వర్యాన విగ్రహానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



పాలు, పూలతో అభిషేకం చేస్తున్న దృశ్యం

కోడ్‌తో కొర్రీ..!



ధంసలాపురం చెరువు అలుగులో పేరుకుపోయిన కంపచెట్లు

రూ.68 లక్షలతో పంట కాల్వ పనులకు శ్రీకారం

- సాగునీటి సరఫరాకు పూర్తయిన అగ్రిమెంట్లు
- ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అర్థాంతరంగా ఆగిన పనులు
- వానలొస్తే మరమ్మతులు ఆగే అవకాశం
- తర్జనభర్జన పడుతున్న అధికారులు

ఖమ్మంఅర్బన్: పంటకాలంలో నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా చేసేందుకు ప్రతి ఏటా జలవనరుల శాఖ పంటల గ్యాప్ పిరియడ్‌లో ముందస్తుగానే ఓఅండ్ఎం (ఆపరేషన్ మెయింటెనెన్స్)లో పనులను గుర్తిస్తుంది. తద్వారా వాటికి సంబంధించిన మరమ్మతు పనులకు అనుమతులు తీసుకొని టెండర్ల ద్వారా పూర్తి చేస్తారు. ఈ ఏడాది ఇప్పటికే కొన్ని పనులు సాగుతుండగా.. వాటిలో రూ.68 లక్షల విలువైన 9 రకాల పనులకు ఎన్నికల కోడ్‌తో కొర్రీగా మారింది.

ఆగిన కొత్త పనులు..

చెరువులు, సాగర్ కాల్వల పరిధిలో తూముల మరమ్మతులు, బలహీన పడిన ప్రాంతాల్లో కట్టలను బలపర్చడం, షట్టర్లు, తూములు, అలుగులు తదితర పనులు చేసేందుకు నిధులు మంజూరు అయ్యాయి. అంతేకాక వాటికి సంబంధించిన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి అగ్రిమెంట్లు సైతం పూర్తి చేశారు. ఈలోగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇదివరకు మొదలైన పనులు తప్ప.. తర్వాత ఎలాంటి కొత్త పనులు చేపట్టలేదు. ఉన్నతాధికారుల సూచనలతో అత్యవసర మరమ్మతుల పనులను సైతం పక్కనబెట్టాల్సి వచ్చింది.

అధికారుల తర్జనభర్జన..

పెనుబల్లి మండలం సమీపంలో సాగర్ ఎడమ ప్రధాన కాల్వ 77.67 కిలో మీటర్ వద్ద కాల్వ కట్ట మరమ్మతు కోసం రూ.46 లక్షల నిధులు కేటాయించారు. వీటికి టెండర్లు కూడా పూర్తయ్యాయి. కానీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పనులన్నీ అర్థాంతరంగా నిలిచిపోయింది. కోడ్ ముగిసిన తర్వాత పనులు చేయాలంటే జూన్ వరకు కోడ్ అమల్లో ఉంది. ఈలోగా వర్షాలు జోరందుకుంటే గ్యాప్ పిరియడ్ అంతా ఎలాంటి పనులు చేయకుండానే పోతుంది. తద్వారా వ్యవసాయ సీజన్‌లో నీటి సరఫరా సమస్యలను అధికమించడం కష్టంగానే ఉంటుందని జలవనరులశాఖ అధికారులు తర్జనభర్జన పడుతున్నారు.

ఎన్నికల విధులు.. ఆగిన పనులు..

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాగు నీటి సమస్యను జిల్లాల వారిగా ఓఅండ్ఎం పనుల వివరాలను రాష్ట్ర జలవనరులశాఖ ఉన్నతాధికారులు పరిస్థితి వివరిస్తూ.. పూర్తయిన టెండర్లు, అగ్రిమెంట్లు అయిన పనులు చేసేందుకు అనుమతి కోసం లేఖ రాసినట్లు తెలిసింది. కనీసం పోలింగ్ తర్వాత అయినా అనుమతి ఇస్తే కొంతమేర పనులు చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ప్రతి ఏటా ఇంజనీర్లు పంటల గ్యాప్ పిరియడ్‌లో సాగు నీటి సీజన్‌లో సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అత్యవసర పనులు చేసేందుకు ఒక ప్రణాళిక తయారు చేసి వాటి అనుగుణంగా పనులు చేస్తుంటారు. ఈ ఏడాది గ్యాప్ పిరియడ్ రాకముందే ఎన్నికల షెడ్యూల్ రావడం, జలవనరుల శాఖ ఇంజనీర్లు సైతం ఎన్నికల విధుల్లో నిమగ్నం కావడంతో ఆ పనులు సైతం ఎక్కడిక్కడే నిలిచాయి.

ఈసీ అనుమతి రావాలి..

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత కొత్త పనులు మొదలు పెట్టె అవకాశం లేదు. జలవనరుల శాఖ ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోయే పనులకు ఈసీ అనుమతి కోసం లేఖ రాసినట్లు సమాచారం. అక్కడ నుంచి అనుమతి వస్తే తప్ప జిల్లాలో కొత్త పనులు మొదలు పెట్టె అవకాశం లేదు.

– విద్యాసాగర్, జలవనరుల శాఖ సీఈ